
# చాటుమాటు సరసం

-పుష్యమి



కృష్ణమూర్తి ఎప్పుడెళ్తాడా అని అరగంట నుంచి ఎదురు చూస్తున్నాడు శ్రీరాజ్.

సాధారణంగా తొమ్మిదిన్నరకల్లా స్కూటర్‌మీద ఆఫీస్‌కి వెళ్లిపోతాడు కృష్ణమూర్తి. మళ్లీ రాత్రి ఏడయితేనేగానీ ఇంటికి రాడు.

పిల్లలు పొద్దున్న తొమ్మిదికి స్కూల్‌కి వెళ్లిపోయారంటే అయిదవుతోంది ఇంటికొచ్చేటప్పటికి.

అంతవరకూ రాధ ఒంటరిగా వుంటుంది కేవలం తనకోసమేనన్నట్లు.

ప్రతిరోజూ ఆ అందమైన ఏకాంతం కోసం ఎదురుచూడడం శ్రీరాజ్ అలవాటుగా మారింది.

కొన్నినెలల క్రితంవరకూ రాధ అతనికి అందని చందమామ.

ఆమె నిండయిన విగ్రహం, బిగువైన సోయగాలు అతనికి నిద్ర పట్టనిచ్చేవికావు. నిజంగా అందుతుందో లేదో నమ్మకం లేనప్పుడు కలల్లో విహరిద్దామనుకున్నా అది కుదిరేది కాదు. ఎందుకంటే సరిగ్గా కునుకుపడితేకదా కలలయినా వచ్చిపోవడానికి.

రాధ ముఖంలో పెద్ద అందం లేదు. అందమైన మలుపులు తిరిగిన అవయవాలే ఆమెకి ఎట్రాక్షన్.

ఇద్దరు పిల్లల తల్లిలా కన్పించదు.

ఆమెపట్ల ఏ క్షణం నుంచి ఆకర్షణ మొదలయిందో గుర్తు చేసుకోవడం కష్టం.

కానీ ఆ భావన అంకురించినప్పటి నుంచి ఓ సుడిగాలిలా అతడ్ని చుట్టుముట్టింది.

పాత ద్రాక్షసారా మధురంగా వున్నట్టు ప్రౌఢలే అందంగా కనబడతారేమో అనుకున్నాడు.

కొన్నిసార్లు కృష్ణమూర్తితో పేకాట పేరు చెప్పి వెళ్లి వాళ్లింట్లో కూర్చున్నాడు.

మధ్యమధ్యలో టీలు, పకోడీలు అందించడానికి వచ్చేది రాధ.

కేవలం దానికోసమే వెళ్లేవాడు శ్రీరాజ్. కావాలనే ఓడిపోయేవాడు కృష్ణమూర్తి విజయోత్సాహంతో వూగిపోతుండేవాడు.

రాధ వంగి టీ అందిస్తున్నప్పుడు స్వేచ్ఛగా తుళ్లే రెండు పసిడి చందమామలను రవిక ముడివేసి ఉక్కిరిబిక్కిరి చేసేస్తున్నట్లు అన్పించి గుటకవేసేవాడు శ్రీరాజ్.

ఆమె పొడుగాటి చేతివేళ్లను ఏదో నెపం మీద స్పర్శించాలన్పించేది. ఆ మృదుత్వంలో ఏదో విద్యుత్ కోసం అతని అన్వేషణ.

ఆమెని కాస్త సన్నిహితంగా చూసినప్పటి నుంచి రాధ తనకి కావాలన్పించేది.

ఎలా...ఎలా?

ఈ మథనం ఒకవైపు సాగుతుండగానే కొన్నిసార్లు రాధకి, ఆమె పిల్లలకి తన స్కూటర్‌పై లిఫ్ట్ ఇచ్చాడు శ్రీరాజ్.

సాధారణంగా ఆడవాళ్లు స్కూటర్‌మీద వెళ్తున్నప్పుడు భర్త కాలిమీద చేయివేసి కూర్చుంటారు.

అదే అలవాటు ప్రకారం శ్రీరాజ్ మోకాలిపైన చేయివేసి కూర్చుంది రాధ.

ఆమె చేతి మెత్తదనం తననంతగా కాల్చేస్తుందని ఆ క్షణంవరకూ తెలియలేదు శ్రీరాజ్‌కి.

సడన్‌బ్రేక్ కావాలని వేసినప్పుడు తాకీ తాకని ఆమె తనూ లావణ్యం తమకపు గమకాలు పులకించింది.

ఏ మధ్యలోనో రాధ తన పొరబాటు గుర్తించి రవ్వంత సిగ్గుతో చేయి వెనక్కి తీసుకునేది.



అడల్ట్స్ ఓన్లీ!


అది గమనించి శ్రీరాజ్ ''ఫర్లేదు. మీరు అనీజీగా ఫీల్ కావద్దు. మీకెలా సౌఖ్యంగా అన్పిస్తే అలాగే కూర్చోండి'' అన్నాడు.

రాధ ముసిముసి నవ్వులు నవ్వింది.

ఒకసారి అనుకోకుండా జరిగిపోయింది. అన్నాళ్లూ ఎదురుచూసిన ఆ మధుర సంఘటన.

మంచం నవారు ఎవరిచేతనో బిగిస్తుంది రాధ. ఆ సమయంలో కృష్ణమూర్తి వూళ్లో లేడు.

ఆ నవార్లు బాగుచేసేవాడితో ఒంటరిగా ఇంట్లో వుండడం రాధకి ఇష్టం లేక పోయింది.




శ్రీరాజ్‌కి కబురు చేసింది రాధ.

ఆమె అడగాలే కానీ ఇల్లంతా కడిగి ముగ్గులేయమన్నా శ్రీరాజ్ రెడీ!

''ఏమిటి రాధగారూ?'' అని వెళ్లాడు శ్రీరాజ్.

రాధ ఆ రోజు కనకాంబరపు రంగు నేత చీర కట్టుకుంది. పొద్దుటినుంచి ఇంటి పనుల్లో అలసిపోయినట్లుగా ఆమె ముఖం వుంది. తల దువ్వుకోకుండా సిగ చుట్టుకుంది.

ప్రత్యేకించి అలంకరించుకోకపోయినా అందంగా వుంటుంది రాధ అనుకున్నాడు శ్రీరాజ్.

అది నిజంగానే ఆమె సౌందర్యమో లేక తన వ్యామోహమో అతనికి నిజంగా తెలియలేదు.

నవారు నేసే అతను ఒకవైపు నుంచి లాగుతుంటే రాధ అతనికెదురుగా కూర్చుని బిగిస్తోంది. ఆ పనిలో ఆమె వక్షోజాల కదలిక స్పష్టంగా గమనిస్తున్నాడు శ్రీరాజ్. బ్రా వేసుకున్నట్లు లేదనుకున్నాడు.

ఆమెకి సహాయం చేస్తున్నట్టే చేస్తూ ఆమె చేతుల్ని నిమిరాడు శ్రీరాజ్.

రాధ చేతులు సుతారంగా వదిలించుకోబోయింది.

శ్రీరాజ్ వదలదల్చుకోలేదు. చేతివేళ్ల నుంచి జబ్బలవరకూ తడిమేసాడు. అంతకుమించి హద్దు దాటాలంటే అతని చేతివేళ్లు వణికాయి.

రాధ హఠాత్తుగా లేచింది.

ఆమె ముఖంలో మార్పు.

అసహనమో, అసహ్యమో, అంగీకారమో చెప్పడం కష్టం.

అరగంటలో నవారు బిగించి ఆ ముసలాడు డబ్బులు తీసుకుని వెళ్లిపోయాడు..

పరుపు ఎత్తి మంచం మీద వేయడానికి శ్రీరాజ్ సహాయమడిగింది రాధ.

శ్రీరాజ్‌కి కొంత జంకుగా ఉంది కాని ఇంతకుమించిన ఏకాంతం దొరకదు. తియ్యటి ముద్దులయినా, చెంపదెబ్బలయినా ఈ ఏకాంతం నిశ్శబ్దంగా, రహస్యంగా తనలో ఇముడ్చుకుంటుంది.

ధైర్యం చేసాడు శ్రీరాజ్. ''కొత్తగా పెళ్లయినవాళ్లు మంచం నవారు బిగించాడంటే అర్థం ఉంది'' అర్థోక్తిగా నవ్వాడు.

రాధ చురుగ్గా చూసింది ''పెళ్లయి రెండురోజులయినా, ఇరవయ్యేళ్లయినా మంచమేగా?'' అంది.

పరుపు మంచం మీద పడేసినప్పుడు రాధ శరీరం అతనికి అతి దగ్గరగా తాకింది. ఆ నిండుదనం, నునుపుదనం శ్రీరాజ్‌ని వశం తప్పేలా చేసాయి.

''ఇంత సాయం చేసానుగా! పార్టీ ఇవ్వరూ?'' అన్నాడు.

''పార్టీ అంటూ ఏముంది? కావాలంటే ఈ మంచమ్మీద కాసేపు పడుకో''

రాధ కంఠం కూడా వణికిన అనుమానం.

''ఒంటరిగానా?'' రాధ మౌనం వహించింది.

అంత ధైర్యం ఎలా వచ్చిందో శ్రీరాజ్‌కి తెలియలేదు. రాధని మీదకి లాక్కున్నాడు. ఆవేశంతో ఎక్కడెక్కడ ముద్దాడుతున్నాడో స్పృహేలేదు. రాధ పెదవులు తన చెంపలని స్పృశించడం మాత్రమే తెలుసు.

ఆ తర్వాత అతనికేకాదు ఆమెకి కూడా తెలియలేదు. తామిద్దరూ ఏమైపోతున్నారో? కెరటంలా తుళ్లి జ్వాలలా రగిలి పూల నుంచి రహస్య పరిమళాన్ని పీల్చి మైకంలా అనుభూతి చెంది వెన్నెల్లా చల్లబడి ఓ తెల్లవారుఝాము పొగమంచులా మౌనంగా ఒకరి గుండెల్లో మరొకరు ఒదిగిపోయినప్పుడు ఏం జరిగిందో తెలిసింది.

శ్రీరాజ్‌కి ఆశ్చర్యంగా అన్పించింది.

రాధ ఎందుకు తనని కాదనలేకపోయిందా అని?

అంతవరకూ ఆమె భర్తనేతప్ప మరో వ్యక్తిని ఎరగదు.

లైంగికపరమైన విశ్శృంఖలతతో తనకు చేరువైందనుకోవడానికి ఆస్కారమేలేదు. కోరిక ఉంటే వుండొచ్చు. కానీ వాటిని తీర్చలేని అరసికుడు కాదు ఆమె భర్త.

మరి తనని వలచిందా?

రాధకీ ఆ విషయం అంతుపట్టలేదు.

మొదట్లో శ్రీరాజ్ తనకేసి చూడడం చిరాకుగా అన్పించినా తర్వాత గర్వం కలిగింది. తన అందచందాలకు ఓ ఆరాధకుడు దొరికాడని.

సరదాగా అతను మాట్లాడే తీరుకి తనకి తెలియకుండానే మనసులో ఇష్టం ఏర్పరచుకుంది.

ఏకాంతం ఎంతటిదైనా తెగించేలా చేస్తుంది. ఆ తెగింపుని ఒకే ఒక్క ఛీత్కారంతో నిలిపివేయగలదు రాధ తల్చుకుంటే. కానీ తల్చుకోలేదు. వలపు వేడిలో ఆ తలపే రాలేదు.

ఆ మరుసటిరోజు ఆ సంఘటన నెమరేసుకుంటే రాధకి వింతగా, సిగ్గుగా, రవ్వంత గిల్టీగా అన్పించింది. అది ఎంతోసేపు లేదు.

అప్పటినుంచి రాధ శ్రీరాజ్ ఎప్పుడు ఏకాంతం దొరు

## A జోక్స్

**చీకట్లో**

''కట్టుకున్న భార్య అని చూడకుండా ఆమెను ఎందుకలా రేప్ చేశావ్?!'' అడిగారు జడ్జిగారు.

''సారీ సార్! చీకట్లో ఆమెను సరిగ్గా పోల్చుకోలేకపోయాను!'' చెప్పాడు రవి.

-శ్రీనివాస్ వల్లాల (పిఠాపురం)

★★★

**వద్దు**


''ఒరేయ్ రాజూ! నీ భార్యమీద నాకు అనుమానం కల్గుతోందిరా!'' కొడుకుతో అంది తల్లి.


''ఎందుకమ్మా?''

''మధ్యాహ్నం నిద్రలో 'వద్దుమోహన్, వద్దు మోహన్' అంటూ కలవరించిందిరా''

''వద్దనేగా అంది. సరే మోహన్ అనలేదుగా అనుమానం దేనికమ్మా''

-తిరుమలరాజా రఘువర్మ (దేవుపల్లి)




కుతుందా అని ఎదురు చూసేవారు చేజిక్కించుకునేవారు.

శ్రీరాజ్ ఓ సేల్స్‌మాన్. కానీ క్యాంపులు తిరగడం తగ్గించేసాడు.

ఓరోజు గొలుసు, గాజులు పట్టుకొచ్చాడు. అవి ధరిస్తే తన భార్యవేనన్నాడు.

రాధని ఏనాడో వలపుమైకం కమ్మేసింది. ఆమెకి భర్త, పిల్లలకన్నా శ్రీరాజ్ సర్వస్వమయ్యాడు.

★★★

కృష్ణమూర్తి వెళ్లిపోగానే శ్రీరాజ్ రాధ ఇంట్లోకి చొరబడ్డాడు. రాధ వంటగదిలో అట్లు వేస్తోంది.

వెనగ్గా వెళ్లి ఆమెని గట్టిగా అదుముకున్నాడు శ్రీరాజ్.

''ఏయ్! వదులు. పొయ్యి దగ్గర సరసమేమిటి?'' అతనికి ఎదురు తిరిగింది రాధ.

''సింబాలిజం! అక్కడ మంట, మనలో మంట'' అని రాధ ఎత్తయిన గుండెల మీద ముద్దాడాడు శ్రీరాజ్.

''ఇప్పుడే వద్దు. ఈరోజు ఎక్కడికయినా బయటకి వెళ్దాం''

''నలుగురి కళ్లల్లో పడతాం''

''ఇంట్లో మనిద్దరమే వుంటే జనాలకి అనుమానం. బయట సినిమాలకి, హోటల్స్‌కి జంటగా వెళ్లినా అనుకోకుండా కలుసుకున్నారనుకుంటారు. ఏదో సాకు చెప్పొచ్చు. ఎలాగూ రాఖీ పండగ వస్తోంది. అందరిముందూ రాఖీ కట్టేస్తాను'' అన్నది రాధ.

ఆమె జాణతనానికి ఒక్కక్షణం నివ్వెరపోయాడు శ్రీరాజ్.

''మొన్న ఎదురింటి విజయలక్ష్మి అడిగింది ఏంటి నీ నోరు సిగరెట్ వాసన వేస్తోందని. నువ్వేమో సిగరెట్లమీద సిగరెట్లు వూదేస్తావు. ఆ నోటితోనే ముద్దులు. నువ్వెళ్లాక యాలకులు, దాశించెక్క అన్నీ నమలాల్సి వస్తుంది'' అని ముద్దుగా గునిగింది రాధ.

★★★

మరో అరగంట తర్వాత వారిద్దరూ సినిమాహాల్‌లో వున్నారు.

వాళ్లు సినిమా చూడడానికి మాత్రం రాలేదు.

రాధకెంతో థ్రిల్లింగ్‌గా వుంది. ఈ రకమైనరొమాన్స్!

దొంగ ముద్దుల్లో తియ్యదనం, చాటుమాటు సరసంలో ఘాటుదనం ఆమెని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

ఈ లోకానికి తమ రహస్య ప్రణయం తెలియనే తెలియదు.

ఈ అందమైన ఏకాంతంలోని ఆనందం తనకి, రాజ్‌కే సొంతం. నైతిక విలువల గురించి ఆలోచించేంతటి స్థాయి లేదామెకు.

**సవారు నేసే అతను ఒకవైపు నుంచి లాగుతుంటే రాధ అతనికెదురుగా కూర్చుని బిగిస్తోంది. ఆ పనిలో ఆమె వక్షోజాల కదలిక స్పష్టంగా గమనిస్తున్నాడు శ్రీరాజ్. బ్రా వేసుకున్నట్లు లేదనుకున్నాడు. ఆమెకి సహాయం చేస్తున్నట్లే చేస్తూ ఆమె చేతుల్ని నిమిరాడు శ్రీరాజ్. రాధ చేతులు సుతారంగా వదిలించుకోబోయింది. శ్రీరాజ్ వదలదల్చుకోలేదు. చేతివేళ్ల నుంచి జబ్బలవరకూ తడిమేసాడు. అంతకుముందు హద్దు దాటాలంటే అతని చేతివేళ్లు వణికాయి.**

సినిమా పూర్తయ్యాక ఇద్దరూ స్కూటర్‌మీద బయలుదేరారు.

మెయిన్‌రోడ్ సెంటర్‌లో రాధని డ్రాప్ చేస్తాడు శ్రీరాజ్. అక్కడనుంచి రిక్షాలో ఇంటికి వెళ్లిపోతుంది రాధ.

ఎవరైనా అడిగినా బంధువులింటికి వెళ్లొస్తున్నాననేది.

థియేటర్ నుంచి కొంతదూరం రాగానే ''అరే సిగరెట్లు అయిపోయాయి'' అని స్కూటర్ రోడ్డుకి పక్కగా ఆపాడు శ్రీరాజ్.

రోడ్‌కి అవతలవైపు ఉన్నాయి కిళ్లీ షాపులు.

''నేవెళ్లి చిటికెలో పట్టుకొచ్చేస్తాను'' అని స్కూటర్ స్టాండ్ వేసాడు శ్రీరాజ్.

రాధకి చిరుకోపం ముంచుకొచ్చింది. ''రోడ్‌మీద ఆపితే నలుగురూ చూడరూ?'' అని కాస్త దూరంగా నిలబడింది స్కూటర్‌కి.

అయినా తనని ఎవరో గమనిస్తున్నారన్న అనుభూతి.

సిగరెట్ ప్యాకెట్ కొనుక్కుని అక్కడే ఓ సిగరెట్ అంటించుకుని తిరిగొస్తున్నాడు శ్రీరాజ్.

సడెన్‌గా ఓ లారీ వచ్చింది.

శ్రీరాజ్ చూసుకోలేదు.

లారీడ్రైవర్ సడెన్‌బ్రేక్ వేయబోయినా లాభం లేకపోయింది.

జనం మూగారు.

రోడ్‌కి ఆవలివైపున్న రాధ స్థాణువులా నిలబడి జరుగుతున్న సంఘటనలని చూస్తోంది.

కెవ్‌మని కేక వేయాలని, భోరున ఏడ్వాలని, పరుగు పరుగున వెళ్లి శ్రీరాజ్‌ని ఆప్యాయంగా దగ్గరకు పొదువుకోవాలని రకరకాల ఆలోచనలు.

ఆమె మనసుని ఏ గిల్టీ ఫీలింగో నొక్కేసింది.

దగ్గరకెళ్తే ఏమనుకుంటారు? ఏం చెబుతుంది?

ఆమెకి మానవత్వం, పొరుగింటి పరిచయం ఏమీ స్ఫురించలేదు. తమ సంగతి బయటపడుతుందేమోనన్న భయం, అవమానం కలుగుతుందేమో అనుమానం.

మౌనంగా, నిస్ప్రాణంగా తన దారిన తాను నడుచుకుంటూ వెళ్లసాగింది రాధ.

చాటుమాటుగా పడక పంచుకునే ఓ రహస్య అనుబంధమే తప్ప సుఖాలతో సమానంగా ఆత్మీయతని, వేదనని పంచుకోవాలంటే సమాజం గుర్తించిన ఓ గౌరవ బంధం కావాలని రాధకి అంతవరకూ తెలియలేదు. తెలిసేటప్పటికి ఆలస్యమైంది.

తామిద్దరి మధ్యా ఆ సంబంధం లేకపోతే బహిరంగంగా కంటతడి పెట్టగలిగేదేమో?

★